శుభోదయం
www.dainamicnews.com
డైనమిక్
ప్రజల కోసం - ప్రగతి కోసం
dianamicnews Tv
dianamicnews.epaper.com

విలేకరులు కావలెను
తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న డైనమిక్ దినపత్రికలో అన్ని మండలాల వారీగా విలేకరులు కావలెను.

డైనమిక్
CELL : 96523 03089

తెలంగాణా- ఏపి | సంపుటి : 1 | సంచిక : 176 | పేజీలు : 4 | ఎడిటర్ : పర్వతం పరమేష్ | గురువారం 29 అక్టోబర్ 2026 | వెల : 4/-

నీటి నాణ్యతపై రాజీ వద్దు!

ట్రీటెడ్ వాటర్ వినియోగంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

- తాగునీటి సరఫరాకు ఆటంకం రాకూడదు
- నవంబర్ 1 నుంచి కొత్త ఆదేశాల అమలు
- నిర్మాణాలు, గార్డెనింగ్‌కు శుద్ధి చేసిన నీరే వాడాలి
- డేటా సెంటర్లకూ ట్రీటెడ్ వాటర్ సరఫరా
- ఎస్టీపీల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ
- ట్యాంకర్ల ట్రాకింగ్‌కు ప్రత్యేక వ్యవస్థ
- ట్రీటెడ్ వాటర్ కోసం టోల్‌ఫ్రీ నంబర్
- 26 ఎస్టీపీల నుంచి గ్రీన్ ట్యాంకర్ల ద్వారా పంపిణీ

హైదరాబాద్

హైదరాబాద్ క్యూర్ పరిధిలో తాగు నీటి సమస్య రాకూడదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. భవన నిర్మాణాలకు, మొక్కలు, గార్డెనింగ్ వంటి అవసరాలకు శుద్ధి చేసిన నీటినే వినియోగించాలని సీఎం ఆదేశించారు. ట్రీటెడ్ వాటర్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికా రులకు సూచించారు. ప్రైవేట్ ఎస్టీపీల ఏర్పా టును ప్రోత్సహించాలని, డేటా సెంటర్లకూ శుద్ధి - మిగతా3లో

తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ

- కీలక శాఖల్లో భారీ మార్పులు
- విద్యుత్ శాఖ నుంచి నవీన్ మిట్టల్‌కు ఉద్వాసన
- జయేష్ రంజన్‌కు మున్సిపల్ శాఖల నుంచి విముక్తి
- ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వికాస్ రాజ్
- గిరిజన సంక్షేమ శాఖ బాధ్యతలు రాహుల్ బొజ్జాకు
- హెచ్ఎండీఏ బాధ్యతలు సర్ఫరాజ్ అహ్మద్‌కు
- పలువురు అధికారులకు కొత్త పోస్టింగులు

వివరాలు 3లో..



బ్యాలెట్ పద్ధతిలోనూ కాంగ్రెస్‌కు తప్పని ఓటమి

- నాలుగు రాష్ట్రాల్లో 28 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు
- కాంగ్రెస్ పరాజయంపై ప్రధాని మోదీ వ్యంగ్యాస్త్రాలు
- ఎన్నికల విధానంపై ప్రతిపక్షాలకు మోదీ కౌంటర్
- ఎక్స్ వేదికగా కాంగ్రెస్‌పై విమర్శలు
- ఎన్నికల ఫలితాలతో రాజకీయ వర్గాల్లో చర్చ
- మోదీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ స్పందనపై ఆసక్తి

ఆపరేషన్ సిందూర్ తర్వాత.. పాక్‌కు భారత్ ఆహ్వానం!

- ఢిల్లీలో నవంబర్ 20-22 వరకు ఎస్‌సీఓ సివిలైజేషన్ డైలాగ్ ఫోరమ్
- పది సభ్య దేశాలకూ ఆహ్వానం.. సాంస్కృతిక సంబంధాల బలోపేతమే లక్ష్యం
- ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరి వద్దన్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



స్పెయిన్‌లో ఘోర ప్రమాదం



స్పెయిన్‌లో ఘోర రైలు ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. టోలెడో ప్రావిన్స్‌లో రెండు హైస్పీడ్ రైళ్లు ఢీకొన్న ఘటనలో 64 మంది మరణించినట్లు సమాచారం. పలువురు ప్రయాణికులు గాయపడగా, క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు.

- రెండు హైస్పీడ్ రైళ్లు ఢీ.. 64 మంది మృతి!
- ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని పెడ్రో సాంచెజ్
- రెండు రైళ్లలో 500 మందికిపైగా ప్రయాణికులు
- తీవ్రంగా దెబ్బతిన్న బోగీల్లో సహాయక చర్యలు
- మాడ్రిడ్-అండలూసియా మార్గంలో రైళ్ల రాకపోకలు నిలిపివేత
- పోలీసు, అగ్నిమాపక, అత్యవసర బృందాల రంగప్రవేశం
- రైలు ప్రమాదంపై స్పెయిన్ ప్రధాని దిగ్భ్రాంతి
- హైస్పీడ్ రైళ్ల భద్రతపై మరోసారి ఆందోళనలు

ఉద్యోగులకు, పెన్షనర్లకు గుడ్ న్యూస్

- ఉద్యోగులు, పెన్షనర్లకు 3% డీఏ పెంపు
- 1.17 కోట్ల మందికి ప్రయోజనం
- జూలై 1 నుంచే అమలు
- కంటైనర్ల తయారీకి రూ.10 వేల కోట్లు
- గ్రామీణ అభివృద్ధికి రూ.7,395 కోట్లు
- పంచాయతీలకు ప్రత్యేక అధికారాలు
- క్రీడా వస్తువుల తయారీకి రూ.1,856 కోట్లు

ఓటరు జాబితాలో పేరున్నవారికి మళ్లీ ఫారం-6 ఎందుకు?

- ఢిల్లీ ఎస్ఐఆర్‌పై ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు
- ఓటు హక్కును తేల్చి తొలగించేరు.. పారదర్శకతపై ధర్మాసనం కీలక వ్యాఖ్యలు
- ప్రజలకు అర్థమయ్యేలా ఎస్ఐఆర్‌పై విస్తృత ప్రచారం చేయాలని ఆదేశం

వెయ్యి కి.మీ. రేంజ్ మిస్సైళ్లు

- క్షిపణి శిక్షణకు భారత్ వైపు జపాన్ చూపు
- 1,000 కి.మీ. రేంజ్ క్షిపణులపై శిక్షణకు యత్నం
- అటాక్ డ్రోన్ల ప్రయోగంపైనా చర్చలు
- భారత సైన్యం, డీఆర్‌డీవో అధికారులతో భేటీ
- భారత్‌లో పలు రక్షణ శిక్షణ కేంద్రాల సందర్శన
- ఇండో-పసిఫిక్‌లో రక్షణ బంధం బలోపేతం

ఎల్‌నినో కరువుపై అఖిలపక్ష కసరత్తు

- భట్టి విక్రమార్క అధ్యక్షతన కీలక సమావేశం
- తాగునీరు, సాగునీటి సరఫరాపై చర్చ
- ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికకు ప్రాధాన్యం
- రాజకీయ పార్టీల నుంచి సూచనల స్వీకరణ

File Photo

హైదరాబాద్

ఎల్‌నినో ప్రభావం, లోటు వర్షపాతం కారణంగా రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం కార్యాచరణపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన బుధవారం సచివాలయంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు, ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వివిధ రాజకీయ పార్టీల నేతలతో చర్చించారు. కరువు నివారణకు అవసరమైన సూచనలు, సలహాలను స్వీకరించారు. వర్షపాతం లోటు నేపథ్యంలో రానున్న రోజుల్లో తాగునీటి అవసరాలను ఎలా తీర్చాలి, అందుబాటులో ఉన్న నీటి వనరులను ఎలా సంరక్షించాలి అనే అంశాలు సమావేశంలో ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రజలకు తాగునీటి - మిగతా3లో

ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు ప్రత్యేక కమిటీలు

- మండల స్థాయిలో సమన్వయ బృందాల ఏర్పాటు
- ఎంపీడీవో అధ్యక్షతన కమిటీల నియామకం
- గ్రామీణ ఉపాధి, తాగునీటి భద్రతకు ప్రాధాన్యం
- 35,959 చెరువుల పరిధిలో పశుగ్రాసం సాగు
- నీటి తొట్టెల నిర్మాణం, మరమ్మతులకు చర్యలు
- చెక్‌డ్యామ్‌లు, వ్యవసాయ కుంటలతో నీటి సంరక్షణ
- గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రణాళికలు
- వారానికోసారి సమీక్ష.. కలెక్టర్లకు నివేదికలు

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిది

శుభోదయ డైనమిక్ న్యూస్, అక్టోబర్ 28, సూర్యాపేట : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని కేతేపల్లి మండల విద్యాధికారి కొచ్చర్ల బిక్షమయ్య, గ్రామ సర్పంచ్ చిముట పద్మా వెంకన్న యాదవ్ అన్నారు. బుధవారం కేతేపల్లి మండలం భీమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989--90 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు సుమారు రూ.17 వేల విలువైన మైక్ సెట్‌ను అందజేశారు. అదేవిధంగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన తాటికొండ రామ్మూర్తి పుష్పలత దంపతులు తమ కుమారుడి జ్ఞాపకార్థం సుమారు రూ.5 వేల విలువైన డ్రమ్స్‌ను పాఠశాలకు అందించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి కొచ్చర్ల బిక్షమయ్య గారు మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పిస్తూ పేద విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న దాతలను అభినందించారు. తాము చదువుకున్న పాఠశాలను మరచిపోకుండా, దాని అభివృద్ధికి తోడ్పాటు అందించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. దాతలు ఇదే స్ఫూర్తితో ముందుకు వచ్చి సహకరిస్తే విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు కల్పించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిముట పద్మ వెంకన్న యాదవ్ గారు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు సహకరించాలని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చింతమల్ల అంజయ్య, నందిగామ అరవింద్ శర్మ, బచ్చలికూరి సైదులు, గుడపూరి జానయ్య, సంద పాపయ్య, సోమగాని కొండయ్య, కురెల్లి వెంకన్న, జె. నారాయణ, పి. ఆంధ్రయ్య, పాఠశాల ఉపాధ్యాయులు కన్నె శివయ్య, బత్తుల జానకిరెడ్డి, గుమ్మడవల్లి రమేష్, లగిశెట్టి శ్రీధర్, మ్యాడమ్ శేఖర్, పీడీ దోరెపల్లి నాగయ్య, రాపోలు పరమేష్, ఇందిర, సహాయ మేరీ, అటెండర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల సాధనలో ఐఎఫ్‌డబ్ల్యూజే కీలక పాత్ర

ఘనంగా ఐఎఫ్‌డబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

శుభోదయ డైనమిక్ న్యూస్, అక్టోబర్ 28, సూర్యాపేట : జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, ఉద్యోగ భద్రత, వృత్తిపరమైన స్వేచ్ఛ కోసం ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) నిరంతరం పోరాడుతోందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య, కార్యదర్శి ముశం హరి ప్రసాద్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పాత బ్లూసి కేఫ్ సెంటర్‌లో ఐఎఫ్‌డబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు మరియు బ్రెడ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్, కేబుల్ టీవీ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో టిడబ్ల్యూజేఎఫ్‌లో చేరాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సంఘానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల సాధనలో ఐఎఫ్‌డబ్ల్యూజే కీలక పాత్ర పోషిస్తోందని వారు పేర్కొన్నారు. 1950 అక్టోబర్ 28న న్యూఢిల్లీలో ఏర్పాటైన ఈ సంస్థ దేశవ్యాప్తంగా జర్నలిస్టులను ఐక్యం చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందన్నారు. వేతనాల పెంపు, మెరుగైన సేవా నిబంధనలు, పని గంటల క్రమబద్ధీకరణ, ఉద్యోగ భద్రత వంటి అంశాల్లో జర్నలిస్టుల హక్కుల సాధనకు సంస్థ అనేక పోరాటాలు చేసిందని గుర్తుచేశారు. వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన సవరణలు, పత్రికా రంగానికి సంబంధించిన వివిధ కమిటీల్లో జర్నలిస్టులకు ప్రాతినిధ్యం కల్పించే విషయంలో పాత్రికేయ సంఘాల పోరాటాలు కీలకంగా నిలిచాయని వివరించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఒగ్గ సోమన్న, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి నందిపాటి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు గుడపూరి ప్రభాకర్, వంగాల వెంకన్న, షేక్ ఆసిఫ్, చివ్వేంల మండల అధ్యక్షుడు కొంగల సతీష్, మోతే మండల అధ్యక్షుడు కలగాని గణేష్, పెన్‌పహాడ్ మండల అధ్యక్షుడు జయరామకృష్ణ, జర్నలిస్టులు సందీప్, ఎల్. నాగేశ్వరరావు, ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిగుండ్ల గోవర్ధన్ తదితరులను ఘనంగా సన్మానించారు.

పీఏసీఎస్ చిలుకూరులో ఉద్యోగ నియామకాలపై వివాదం.. నిరుద్యోగుల్లో ఆందోళన!

దరఖాస్తుదారులను పిలవకుండా, ఇంటర్వ్యూలు నిర్వహించకుండానే నియామకాలు చేపట్టారంటూ ఆరోపణలు -- ఉన్నతాధికారులు విచారణ జరపాలని గ్రామస్థుల డిమాండ్

శుభోదయ డైనమిక్ న్యూస్, చిలుకూరు, అక్టోబర్ 28: చిలుకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)లో ఉద్యోగ నియామకాల వ్యవహారం వివాదాస్పదంగా మారింది. ఉద్యోగాల భర్తీ కోసం నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు స్వీకరించిన కమిటీకి సుమారు 30 దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం. అయితే, ఈ నెల 26న దరఖాస్తుదారులను పిలవకుండా, ఎలాంటి ఇంటర్వ్యూలు నిర్వహించకుండా ఛైర్మన్ అల్సకాని జనార్దన్, సీఈఓ చిలువేరు లక్ష్మీనారాయణ, సంఘం డైరెక్టర్ల సమక్షంలో నియామకాలు చేపట్టినట్లు పలువురు దరఖాస్తుదారులు ఆరోపిస్తున్నారు. ఉద్యోగ ఎంపిక ప్రక్రియను ఏ విధంగా నిర్వహించారని ప్రశ్నించగా, ఈ నియామకాలతో తనకు సంబంధం లేదని, ఛైర్మన్ మరియు సంఘం డైరెక్టర్లే ఉద్యోగ నియామకాలు చేపట్టారని సీఈఓ లక్ష్మీనారాయణ తెలిపినట్లు దరఖాస్తుదారులు పేర్కొంటున్నారు. దీంతో ఉద్యోగ ఎంపిక ఏ ప్రాతిపదికన జరిగింది? అర్హతలను ఎలా పరిశీలించారు? దరఖాస్తుదారులకు అవకాశం ఎందుకు కల్పించలేదు? అనే ప్రశ్నలు నిరుద్యోగుల్లో వ్యక్తమవుతున్నాయి. మరోవైపు, సంఘంలో చేపట్టిన అభివృద్ధి పనులు, నిర్మాణ పనులపై కూడా కొందరు గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సిబ్బంది సమయపాలనపైనా విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పీఏసీఎస్‌లో చేపట్టిన ఉద్యోగ నియామకాలపై ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి, నియామక ప్రక్రియ నిబంధనల ప్రకారం జరిగిందో లేదో పరిశీలించాలని నిరుద్యోగులు కోరుతున్నారు. అలాగే సంఘానికి వచ్చిన నిధులు ఏ విధంగా వినియోగించారు, చేపట్టిన అభివృద్ధి మరియు నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా అనే అంశాలపై కూడా తనిఖీలు నిర్వహించి, అవకతవకలు ఉన్నట్లు తేలితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఉద్యోగ నియామకాలపై నెలకొన్న సందేహాలను నివృత్తి చేసి, అర్హులైన నిరుద్యోగులకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని వారు కోరుతున్నారు.

రైల్ నిలయం వద్ద కాంగ్రెస్ నేతల ధర్నా..

పలువురు నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ సహా పలువురి అరెస్ట్

మేడ్చల్- మల్కాజ్ గిరి, అక్టోబర్ 28 శుభోదయ డైనమిక్ : హైదరాబాద్‌లోని దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యాలయం రైల్ నిలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ధర్నా ఉద్రిక్తతకు దారితీసింది. నిరసన సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎన్నికల్లో పోటీ చేసిన కాంగ్రెస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నవంబర్ 1న న్యూఢిల్లీలో నిర్వహించనున్న భారీ జాతీయ ర్యాలీకి తెలంగాణ నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వెళ్లేందుకు రైళ్లను కేటాయించడంలో రైల్వే అధికారులు నిరాకరించారని ఆరోపిస్తూ ఈ ఆందోళన చేపట్టారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు 'ఓట్ బచావో.. దేశ్ బచావో' నినాదంతో, ఎస్ఐఆర్ (ూ×=) అంశంపై ఢిల్లీలో ఈ ర్యాలీ నిర్వహించనున్నారు. తెలంగాణ నుంచే 10 వేల మందికి పైగా పాల్గొంటారని కాంగ్రెస్ నాయకులు అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ, రాజకీయ ప్రయోజనాల కోసం అధికార వ్యవస్థలను కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. రైళ్లనుకేటాయించకపోవడాన్ని నిరసిస్తూ ఆందోళన చేసినందుకే తమను అదుపులోకి తీసుకున్నారని ఆరోపించారు. నవంబర్ 1న ఢిల్లీలో జరిగే ర్యాలీకి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వెళ్లకుండా అడ్డుకోవాలని మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆమె విమర్శించారు. అయితే, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను ఎవరూ అడ్డుకోలేరని, ఢిల్లీకి చేరుకుని ర్యాలీలో భారీ సంఖ్యలో పాల్గొంటామని స్పష్టం చేశారు. రైల్వే అధికారుల నిర్ణయంపై కాంగ్రెస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో రైల్ నిలయం పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

సైబర్ నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలి!

నేరేడుచర్ల ఎస్సై సీహెచ్ గోపాల్ రెడ్డి

శుభోదయ డైనమిక్ న్యూస్ -- నేరేడుచర్ల, యువత, మహిళలు, విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని నేరేడుచర్ల ఎస్సై సీహెచ్ గోపాల్ రెడ్డి సూచించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నేరేడుచర్లలోని శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు సైబర్ మోసాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, సెల్‌ఫోన్ వినియోగంలో వ్యక్తిగత గోప్యత పాటించాలని, అపరిచితులతో వ్యక్తిగత సమాచారం, ఫొటోలు పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని తెలిపారు. మహిళలు, విద్యార్థినులు వేధింపులకు గురైతే పోలీసులను సంప్రదించాలని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం ప్రమాదకరమని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కొణతం సీతారామిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు డి.వి. చారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

వసతి గృహాలు, గురుకులాలపై నిరంతర పర్యవేక్షణ

శుభోదయ డైనమిక్ వార్త -- సూర్యాపేట జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించి, ఆరోగ్యం, భద్రత, విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల హాజరు, నాణ్యమైన ఆహారం, తాగునీరు, పారిశుద్ధ్యంపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రతి విద్యార్థికి ఆరోగ్య ప్రొఫైల్ నిర్వహించాలని, చదువులో వెనుకబడిన వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు. యూనిఫారాలు, యంగ్ ఇండియా కిట్ల పంపిణీ, పెండింగ్ బిల్లులు, భవనాల మరమ్మతులపై నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. నవంబర్ 5న వసతి గృహాలు, గురుకులాల పనితీరుపై క్షేత్రస్థాయి సమీక్ష నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. విద్యార్థుల సంక్షేమంలో నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

యువజన కళాకారులకు ఆహ్వానం

నవంబర్ 6న జిల్లా స్థాయి యువజనోత్సవాలు

శుభోదయ డైనమిక్ న్యూస్, సూర్యాపేట, అక్టోబర్ 28: సూర్యాపేట జిల్లాలో 15--29 ఏళ్ల యువతీ యువకులకు నవంబర్ 6న జిల్లా స్థాయి యువజనోత్సవాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయి. జానపద నృత్యం, జానపద గీతాలు, చిత్రలేఖనం, కవిత్వం, వీధి నాటకం విభాగాల్లో పోటీలు నిర్వహిస్తారు. జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించినవారు రాష్ట్ర స్థాయికి, అక్కడ విజేతలుగా నిలిచినవారు 2027 జనవరి 10--12 తేదీల్లో న్యూఢిల్లీలో జరిగే జాతీయ యువజనోత్సవాలకు ఎంపికవుతారు. నమోదుకు చివరి తేదీ: నవంబర్ 4. ఆసక్తి గలవారు జిల్లా యువజన, క్రీడల కార్యాలయం (రూమ్ నం. ూ-04), సమీకృత కలెక్టరేట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలి.
వివరాలకు: 9100949979
ఈ-మెయిల్: ుఎంశీంబతీఖుజూవ్123ఏస్త్రఖుఅశ్రీ.ఛశీఎ
జానపద ప్రదర్శనల్లో సినిమా పాటలకు అనుమతి లేదు. నృత్యం, పాటలు, వీధి నాటక బృందాల్లో గరిష్ఠంగా 10 మంది మాత్రమే ఉండాలి.

స్పెయిన్‌లో ఘోర ప్రమాదం

స్పెయిన్ టోలెడో ప్రావిన్స్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగింది. రెండు హైస్పీడ్ రైళ్లు ఢీకొన్న ఘటనలో 64 మంది మృతిచెందారు. పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయపడ్డారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉంది. మూడు బోగీలు పట్టాలు తప్పగా, రెండు బోగీలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారుఈ ఘటనపై స్పెయిన్ ప్రధానమంత్రి స్పందించారు. స్పెయిన్ రైల్వే నిర్వహణ సంస్థ ఏడీఐఎఫ్ తెలిపిన వివరాల ప్రకారం, దేశంలోని మధ్య ప్రాంతమైన టొలెడో ప్రావిన్స్‌లో ఈ ప్రమాదం జరిగింది. బుధవారం మాడ్రిడ్ నుంచి నైరుతి ప్రాంతంలోని సెవిల్లెకు వెళ్తున్న రెండు హైస్పీడ్ రైళ్లు ఒకే దిశలో ప్రయాణిస్తున్నాయి. వీటిలో ఒక రైలు ఆగి ఉండగా, వెనుక నుంచి వచ్చిన మరో రైలు దాని వెనుక భాగాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో రెండు బోగీలు పట్టాలు తప్పాయి. ఢీకొన్న తీవ్రతకు ఓ బోగీ పూర్తిగా ధ్వంసమై, దాని విడిభాగాలు సమీపంలోని వాలులో చెల్లాచెదురుగా పడిపోయాయి. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. రెండు రైళ్లలో కలిపి 500 మందికిపైగా ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. మూడు బోగీలు చెల్లాచెదురుగా పడి ఉన్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ప్రమాద తీవ్రత దృష్ట్యా మూడు హెలికాప్టర్లు, రెండు మొబైల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్లను ఘటనా స్థలినికి పంపినట్లు ఓ అధికారి వెల్లడించారు. క్షతగాత్రులకు చికిత్స అందించేందుకు స్పోర్ట్స్ పెవిలియన్‌ను సిద్ధం చేశామని ఉర్దా మేయర్ తెలిపారు.

రైళ్ల రాకపోకలకు అంతరాయం

ఈ ప్రమాదంతో మాడ్రిడ్ -అండలూసియా మధ్య రైళ్ల రాకపోకలను అధికారులు నిలిపివేశారు. ప్రయాణికులకు అవసరమైన సహాయం అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఐఆర్‌వో సంస్థ కూడా తన భద్రతా ప్రోటోకాల్‌లను అమల్లోకి తెచ్చి, అధికారులతో కలిసి పనిచేస్తున్నట్లు వెల్లడించింది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రమాదానికి గురైన రైళ్లలో ఒకటి ప్రభుత్వ

మొక్క వెంకన్నను పరామర్శించిన పందిరి నాగిరెడ్డి

కోదాడ శుభోదయ డైనమిక్ వార్త అక్టోబర్ 28 మోతె మండలం ఉర్లుగొండ గ్రామ సర్పంచ్ మొక్క వెంకన్న మంగళవారం సాయంత్రం బరకత్ గూడెం వద్ద రోడ్డు ప్రమాదానికి గురై ఎడమ కాలు విరిగిన విషయం తెలుసుకున్న కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి, ఎం.ఎస్ విద్యా సంస్థల సీఈవో ఎస్.ఎస్ రావు లు కోదాడలోని సురేష్ ఆర్థోపెడిక్ హాస్పిటల్ లో బాధితుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా పందిరి నాగిరెడ్డి డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సర్పంచ్ మొక్క వెంకన్నను పరామర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి, ఎస్.ఎస్ రావు.

సైనిక్ పురి లో ఈ-సిగరెట్ల గుట్టురట్టు..!

మైనర్లకూ నిషేధిత సిగరెట్ల విక్రయాలు.. రూ. 10 కోట్ల నెట్వర్క్ పై దర్యాప్తు

కుషాయిగూడ, అక్టోబర్ 28 శుభోదయ డైనమిక్: నిషేధిత ఎలక్ట్రానిక్ సిగరెట్ల విక్రయాలపై అధికారులు ఉక్కుపాదం మోపారు. హైదరాబాద్ లోని సైనిక పురిలో ఈగల్ ఫోర్స్, కుషాయి గూడ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి 39 నిషేధిత ఎలక్ట్రానిక్ సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారంలో ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. మైనర్లకు సైతం ఈ-సిగరెట్లు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు రావడంతో ఈ కేసు ప్రాధాన్యం సంతరించుకుంది. నిషేధిత ఈ-సిగరెట్ల విక్రయాలకు సంబంధించి వాట్సాప్ ద్వారా ఆర్డర్లు స్వీకరించి, ఫోన్పే ద్వారా చెల్లింపులు తీసుకున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించినట్లు సమాచారం. అనంతరం రవాణా సేవల ద్వారా వినియోగదారులకు సరుకు ను సరఫరా చేసినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో మరికొందరి ప్రమేయం ఉందా? అనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తు న్నారు. ఈ-సిగరెట్ల సరఫరా వ్యవహారానికి కేరళ, కర్ణాటక రాష్ట్రాలతో సంబంధాలున్నట్లు అనుమానిస్తున్నారు. ఈ నెట్వర్క్ సంబంధించి రూ.10 కోట్లకు పైగా లావాదేవీలు జరిగినట్లు వచ్చిన సమాచారంపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఆర్థిక లావాదేవీలు, సరఫరా మార్గాలు, ఆర్డర్లు ఇచ్చిన వ్యక్తుల వివరాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. నిషేధిత ఈ- సిగరెట్లు యువత, మైనర్లకు చేరుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో వాటి విక్రయాల వెనుక ఉన్న నెట్వర్క్ గుర్తించడంపై అధికారులు దృష్టి సారించారు. దర్యాప్తు పూర్తయితే ఈ వ్యవహారానికి సంబంధించిన మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

తుఫాను ప్రభావంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నడిగూడెం, అక్టోబర్ 28 (శుభోదయ డైనమిక్ వార్త): అర్నబ్ తుఫాను ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నడిగూడెం ఎంపీడీవో మల్సూర్ నాయక్ సూచించారు. వర్షాల సమయంలో చెట్లు, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, రైతులు తమ ధాన్యం తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గ్రామస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండి, ప్రజలకు వాతావరణ పరిస్థితులపై అవగాహన కల్పిస్తూ అవసరమైన సూచనలు చేయాలని తెలిపారు.

వ్యర్థాల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన

నేరేడుచర్ల, శుభోదయ డైనమిక్ పి.ఎం. శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎకో క్లబ్, యంగ్ ఎర్త్ లీడర్స్ ఆధ్వర్యంలో వ్యర్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు బట్టు మధు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎకో క్లబ్ ఇన్‌చార్జి, జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఎం. జానకిరాములు విద్యార్థులకు వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించారు. యంగ్ ఎర్త్ లీడర్స్ మెంటర్, పీడీ ఎం. యాదగిరి మాట్లాడుతూ.. వ్యర్థాలను తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ వ్యర్థాలు, ఈ-వ్యర్థాలుగా వేరు చేసి నిర్వహించాలని సూచించారు. పాఠశాల స్థాయిలోనే వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యత పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. సైదులు, రషీద్ ఖాన్, శౌరి, వెంకటేశ్వరరావు, నరసింహారావు, నాగమణి, వెంకటరెడ్డి, భానుమతి, బికోజి, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆర్నాబ్ తుఫాన్‌తో రైతులు ఆగమాగం

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి నష్టపరిహారం అందించాలి: అనంతుల ఆంజనేయులు

నడిగూడెం, అక్టోబర్ 28 (శుభోదయ డైనమిక్ వార్త): ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ సమస్యల కారణంగా ఇప్పటికే సగం పంటలు ఎండిపోగా, చేతికొచ్చే దశలో ఉన్న మిగిలిన పంటలకు ఆర్నాబ్ తుఫాన్ తీవ్ర నష్టం కలిగించిందని బీఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ సభ్యుడు అనంతుల ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. తుఫాన్ ప్రభావంతో కోతకు వచ్చిన ధాన్యం తడిసి ముద్దయిందని, పంట పొలాల్లో పంటలు నేలకొరిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు.ప్రభుత్వం తక్షణమే రైతులకు టార్పాలిన్లు అందించాలని, తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నేలకొరిగిన పంటలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధిత రైతులకు నష్టపరిహారం అందించాలని కోరారు. నడిగూడెం మండలాన్ని తీవ్ర కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు, బంద్‌లు, నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. నడిగూడెం మండలాన్ని తీవ్ర కరువు మండలంగా ప్రకటించే వరకు రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తామని అనంతుల ఆంజనేయులు స్పష్టం చేశారు.

పోలీస్ భరోసా యాత్రలో పాల్గొన్న కాసాని గోపీనాథ్, కాసాని మాధవి

నడిగూడెం, అక్టోబర్ 28 (శుభోదయ డైనమిక్ వార్త): పోలీస్ భరోసా యాత్రలో నడిగూడెం ఎస్సై తేజస్విని ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నడిగూడెం మండల అధ్యక్షుడు కాసాని గోపీనాథ్, నడిగూడెం గ్రామ పాలకవర్గ సభ్యురాలు, 11వ వార్డు మెంబర్ కాసాని మాధవి పాల్గొన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా ఎస్సై తేజస్వినితో కలిసి వారు మౌనం పాటించి అమరవీరులకు నివాళులర్పించారు.

జవహర్‌నగర్ డంపింగ్ యార్డును తక్షణమే తొలగించాలి.ఎంపీ ఈటల రాజేందం

కీసర అక్టోబర్ 28 శుభోదయ డైనమిక్ : జవహర్‌నగర్ డంపింగ్ యార్డును తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తూ ఈటల రాజేందర్ చేపట్టిన పాదయాత్ర బుధవారం రాంపల్లి ప్రాంతం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఈ పాదయాత్రకు స్థానిక ప్రజల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభించింది.. ఈ సందర్భంగా బాలాజీ ఫంక్షన్ హాల్ లో భోజన ఏర్పాట్లు చేశారు : మాజీ మున్సిపల్ చైర్మన్ నాగారం కౌకుంట్ల చంద్ర రెడ్డి మరియు డివిజన్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జవహర్ డంపు యార్డు బంధు చేయాలని పాదయాత్రలో ఎంపీ ఈటల కు స్వాగతం పలికారు . ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా జవహర్ నగర్ డంప్ యార్డ్ వలన చుట్టుపక్కల ఉన్న గ్రామాల వారు అనారోగ్యానికి గురవుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని డంప్ యార్డ్ ను ఈ ప్రాంతం నుంచి తొలగించి దానికి ప్రత్యామ్నాయ మార్గాలను సూచించాలని అన్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో భూగర్భ జలా లు వాడకం వలన పడుతున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు కొండబోయిన నాగరాజు యాదవ్,మామిడి జంగారెడ్డి, ఎల్లసాని నాగరాజు యాదవ్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కర్ర వెంకటేశ్వర్లు, తడిసిన సూర్య శేఖర్ రెడ్డి, పన్నాల వినయ్ రెడ్డి, సురేందర్ రెడ్డి, నాగమల్లేశ్వరరావు, పాల్గొన్నారు.

అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే కేటాయించాలి : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

మేడ్చల్--మల్కాజిగిరి, అక్టోబర్ 28 శుభోదయ డైనమిక్ : కూకట్‌పల్లి నియోజకవర్గంలోని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే కేటాయించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూకట్‌పల్లి నియోజకవర్గంలో సుమారు 25 వేల మంది పేద కుటుంబాలు ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకుని ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులను పారదర్శకంగా గుర్తించి, వారికి ఇళ్లను కేటాయించే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కలెక్టర్‌ను కోరారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం అందుబాటులో ఉన్న 39 వేల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అర్హులైన పేదలకు ప్రాధాన్యత క్రమంలో పంపిణీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్నో ఏళ్లుగా సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, కేటాయింపుల ప్రక్రియను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు.

ఉద్యోగులకు, పెన్షనర్లకు గుడ్ న్యూస్

ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు గుడ్ న్యూస్. 1.17 కోట్లకుపైగా ఉన్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూర్చేలా కరవు భత్యం (డీఏ), కరవు సహాయం (డీఆర్?)ను 3 శాతం మేర పెంచడానికి కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదం తెలిపింది. అంతేకాదు కేంద్ర కేబినెట్ బుధవారం జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రూ.10 వేల కోట్లతో కంటైనర్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రమోషన్ స్కీమ్‌కు ఆమోదం తెలిపింది. అలాగే రూ.7,395 కోట్లతో పీఎం వికసిత్ గ్రామ్ స్వరాజ్ యోజనకు, రూ.1,856 కోట్లతో ఖేలో ఇండియా స్పోర్ట్స్ గూడ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ స్కీమ్‌కు ఆమోదం తెలిపింది. కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ, దీపావళికి ముందు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేబినెట్ డీఏ, డీఆర్‌లను పెంచాలని నిర్ణయం తీసుకుందని తెలిపారు. అంతేకాదు ఈ డీఏ, డీఆర్‌ల పెంపు 2026 జులై 1 నుంచే అమల్లోకి వస్తుందని

పేద ఆర్యవైశ్యులకు వాసవి రక్షణ కవచం అండ

సూర్యాపేట, అక్టోబర్ 28 (శుభోదయ డైనమిక్ న్యూస్): పేద ఆర్యవైశ్యులకు అండగా శ్రీ వాసవి రక్షణ కవచం నిలుస్తోందని గౌరవ సలహాదారులు తప్పీ గాంధీ, కలకోట లక్ష్మయ్య, చల్లా సత్యనారాయణ తెలిపారు. బుధవారం సూర్యాపేటలో చంద్రశేఖర్--పద్మ దంపతులకు రూ.10 వేల విలువైన సైకిల్, బీరువా, రెండు వాటర్ క్యాన్లను వ్యవస్థాపకులు బచ్చు పురుషోత్తంతో కలిసి అందజేశారు. ప్రతి నెలా ఆర్యవైశ్యుల నుంచి రూ.100 సేకరించి, ఒక పేద కుటుంబానికి రూ.10 వేల విలువైన సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. పేద ఆర్యవైశ్యులు ఈ సేవా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకే..

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 8 మందికి జరిమానా.. ఇద్దరికి జైలు శిక్ష

శుభోదయ డైనమిక్ న్యూస్ -- మునగాల, అక్టోబర్ 28: మద్యం సేవించి వాహనాలు నడిపిన ఎనిమిది మందికి కోర్టు జరిమానా విధించగా, ఇద్దరికి ఒకరోజు జైలు శిక్ష విధించింది. మునగాల ఎస్సై మల్లు సంజీవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. అక్టోబర్ 27న మునగాల మండలం తాడువాయి స్టేజీ సమీపంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఎనిమిది మందిని బ్రీత్ అనలైజర్‌తో పరీక్షించి పట్టుకున్నారు. వారిని అక్టోబర్ 28న కోదాడ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం.డి. ఉమర్ ఎదుట హాజరుపరిచారు. విచారణ అనంతరం ఇద్దరికి రూ.2,000 జరిమానాతో పాటు ఒకరోజు జైలు శిక్ష, మిగిలిన ఆరుగురికి ఒక్కొక్కరికి రూ.2,000 చొప్పున జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

నాగశ్రీ మేడమ్‌కు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు

ఆశీర్వాద్ ట్రస్టు తరపున లక్కవరం పాఠశాలకు రూ.20 వేల విలువైన 43 అంగుళాల టీవీ బహూకరణ

శుభోదయ డైనమిక్ న్యూస్ , హుజూర్ నగర్: ఎంపీ యూపీఎస్ లక్కవరం పాఠశాలలో నాగశ్రీ మేడమ్ ఆత్మీయ వీడ్కోలు, సన్మానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగశ్రీ మేడమ్, లెనిన్ దంపతులు ఆశీర్వాద్ ట్రస్టు తరపున పాఠశాలకు రూ.20 వేల విలువైన 43 అంగుళాల టీవీని బహూకరించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు సుధాకర్ అధ్యక్షత వహించారు. నాగశ్రీ మేడమ్ సేవలను గుర్తుచేసుకుంటూ, ఆమెకు ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలనే ఉద్దేశంతో లెనిన్, నాగశ్రీ దంపతులు టీవీని బహూకరించడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పద్మ, పాఠశాల ఉపాధ్యాయులు అశోక్, సుజాత, సైదులు, శ్రీనివాస్ రెడ్డి, గీతా మేడమ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఆత్మీయ వీడ్కోలు, సన్మాన కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య జరిగింది.

పట్టభద్రుల ఓటరు నమోదుపై విద్యావంతులు నిర్లక్ష్యం వీడాలి

నవంబర్ 6 చివరి తేదీ.. అర్హులంతా ఓటరుగా నమోదు చేసుకోవాలి: బెల్లంకొండ నవీన్ గౌడ్

నడిగూడెం, అక్టోబర్ 28 (శుభోదయ డైనమిక్ వార్త): వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియ నత్తనడకన సాగుతుండటంపై బీసీ సంఘం నేత బెల్లంకొండ నవీన్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టభద్రుల ఓటరు నమోదుకు నవంబర్ 6 చివరి తేదీ కావడంతో అర్హులైన వారు గడువులోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఓటరు నమోదుపై అవగాహన కల్పించేందుకు అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం గ్రామగ్రామాన తిరిగి పట్టభద్రులకు విజ్ఞప్తి చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సమాజంలో మార్పును కోరుకునే విద్యావంతులు, మేధావులు ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ప్రజల సమస్యలపై ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు స్పందించాలంటే ఓటు హక్కును సమర్థంగా వినియోగించుకోవడం అవసరమని పేర్కొన్నారు. విద్యావంతులు మౌనంగా ఉంటే ప్రజాస్వామ్యానికి నష్టం జరుగుతుందని, ఓటు ద్వారా తమ అభిప్రాయాన్ని తెలియజేయాలని అన్నారు. వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు గడువులోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని ఓటరుగా నమోదు కావాలని బెల్లంకొండ నవీన్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

గిరిజన గ్రామాల్లో రక్తహీనతపై ప్రత్యేక నిఘా!

15 రోజుల్లో సర్వే పూర్తి చేయాలి.. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి: కలెక్టర్ చంద్రశేఖర్

నల్గొండ బ్యూరో,శుభోదయ డైనమిక్ న్యూస్ గిరిజన సంక్షేమ కమిటీ గుర్తించిన 7 గ్రామాల్లో 18 ఏళ్లలోపు బాలికలు, మహిళల్లో రక్తహీనతను గుర్తించేందుకు 15 రోజుల్లోగా సమగ్ర సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. రక్తహీనతతో బాధపడుతున్న వారిని గుర్తించి, వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు.బుధవారం కలెక్టరేట్‌లో శిశు సంక్షేమ శాఖ కార్యకలాపాలపై సీడీపీఓలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. సర్వే ఫలితాల ఆధారంగా బాధితులకు అవసరమైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. జిల్లాలో మంజూరైన 41 నూతన అంగన్‌వాడీ కేంద్రాలకు సోమవారం లోగా శంకుస్థాపన చేయాలని, గడువులోగా పనులు ప్రారంభించని కేంద్రాలకు తిరిగి అనుమతులు మంజూరు చేయబోమని స్పష్టం చేశారు. చిన్నారులకు పౌష్టికాహారం, నాణ్యమైన ప్రాథమిక విద్య అందించాలని, ఐదేళ్లలోపు పిల్లల బరువు, ఎత్తును క్రమం తప్పకుండా నమోదు చేసి వారి ఎదుగుదలను పర్యవేక్షించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు బోధించే బాధ్యత టీచర్లదేనని, ఆయాలు పాఠాలు బోధించకూడదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే సంబంధిత టీచర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, మహిళలకు నిరంతరం వైద్య సేవలు అందేలా చూడాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో అంగన్‌వాడీ టీచర్లు చేస్తున్న కృషిని కలెక్టర్ అభినందించారు. సమావేశంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, శిశు సంక్షేమ శాఖ అధికారి లావణ్య, సీడీపీఓలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

మానవ హక్కుల కేసుల్లో నల్గొండ జిల్లా భేష్!

గతేడాది 45--50 కేసులు.. ఈ ఏడాది ఇప్పటివరకు ఐదే!

జిల్లా అధికారుల స్పందనపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ ప్రశంసలు

శుభోదయ డైనమిక్ న్యూస్ -- నల్గొండ బ్యూరో
మానవ హక్కుల కేసుల పరిష్కారంలో నల్గొండ జిల్లా యంత్రాంగం పనితీరు అభినందనీయమని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ప్రశంసించారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది జిల్లాలో మానవ హక్కుల కేసులు గణనీయంగా తగ్గాయని తెలిపారు.బుధవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించి అత్యవసర విభాగం, ఐసీయూ, యూడీఐడీ కేంద్రాల్లో సౌకర్యాలు, రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది ఇప్పటివరకు నల్గొండ జిల్లా నుంచి కేవలం ఐదు ఫిర్యాదులు మాత్రమే మానవ హక్కుల కమిషన్‌కు అందాయని తెలిపారు. గతేడాది 45 నుంచి 50 కేసులు నమోదయ్యాయని, వాటిలో ఒకటి మినహా మిగిలిన కేసులపై జిల్లా అధికారులు స్పందించి వివరాలు సమర్పించారని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా గతంలో 17 వేల కేసులు పెండింగ్‌లో ఉండగా, వాటిలో 15 వేలకుపైగా పరిష్కరించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ప్రతిరోజూ 40 నుంచి 50 ఫిర్యాదులు అందుతున్నాయని, ప్రధానంగా విద్య, వైద్యం, భూ సమస్యలు, సీనియర్ సిటిజన్లు, పోలీసు, రెవెన్యూ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు ఉంటున్నాయని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేలా కమిషన్ చర్యలు తీసుకుంటోందన్నారు.

ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలి
నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి ప్రతిరోజూ సుమారు 1,200 మంది ఔట్ పేషెంట్లు వస్తున్నారని, 700 మంది ఇన్‌పేషెంట్లకు చికిత్స అందించే సామర్థ్యం ఉందని చైర్‌పర్సన్ తెలిపారు. ప్రతి నెలా సుమారు 800 ప్రసవాలు జరుగుతున్నాయని, వీటిలో 60 శాతం సాధారణ ప్రసవాలు, 40 శాతం సిజేరియన్లు ఉంటున్నాయని వివరించారు. వైద్యపరంగా అవసరమైనప్పుడు మాత్రమే సిజేరియన్ చేయాలని, సాధారణ ప్రసవాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని వైద్యులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యులు, మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. విద్య, ఆరోగ్య సేవలను ప్రజలందరికీ అందించడం సమాజానికి చేసే గొప్ప సేవ అని అన్నారు.ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవో వై. అశోక్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్, ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేష్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తెలుగు యువత నేత మృతి

కన్నీరుమున్నీరుగా కుటుంబ సభ్యులు.. చెన్నకేశవ నగర్‌లో విషాద ఛాయలు

శుభోదయ డైనమిక్ వార్త । పల్నాడు బ్యూరో
పల్నాడు: రోడ్డు ప్రమాదం ఓ కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది. చిన్ననాటి నుంచి ఎంతో ఆప్యాయంగా పెంచుకున్న కుమారుడు అకాల మరణం చెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. చెన్నకేశవ నగర్ కాలనీకి చెందిన జగన్నాథం లక్ష్మయ్య (32) మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. లక్ష్మయ్య డిగ్రీ వరకు చదువుకున్నప్పటికీ కుటుంబ పోషణ బాధ్యతల కారణంగా చదువును మధ్యలోనే ఆపేశాడు. తెలుగుదేశం పార్టీలో యువనేతగా ఎదుగుతూ అందరితో ఆప్యాయంగా మెలిగిన లక్ష్మయ్య మృతి స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఒకే కుటుంబంలో అన్నదమ్ములుగా ఎంతో అనుబంధంతో పెరిగిన వారిలో లక్ష్మయ్య దూరం కావడంతో అతడి సోదరుడు తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. తండ్రి రాచకొండయ్య, తల్లి అచ్చమ్మ తమ కుమారుడిని తలచుకుంటూ బోరున విలపించడం అక్కడున్న వారిని కలచివేసింది. లక్ష్మయ్య మృతితో చెన్నకేశవ నగర్ కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, స్నేహితులు, కాలనీవాసులు లక్ష్మయ్య అంత్యక్రియల్లో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు, మాచర్ల మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి యనమల సుష్మ తరఫున పార్టీ నాయకులు రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. టీడీపీ నేతలు నార్ల రాముడు (చాపల రాముడు), దాసు తదితరులు ఈ సహాయాన్ని అందించారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన ఆర్థిక సహాయాన్ని కూడా బాధిత కుటుంబానికి అందేలా కృషి చేస్తామని పార్టీ నాయకులు హామీ ఇచ్చారు.

సేవాలాల్ మహారాజ్ మందిర నిర్వహణకు అడ్డంకులు తొలగించాలి

ఎస్టీ కమిషనర్ జె. హుస్సేన్ నాయక్ ను కులచారి
దినేష్ కుమార్ కు వీరి యొక్క సమస్యలు వివరించి చెప్పడమైనది.

ఇందల్వాయి: ఇందల్వాయి మండల ఉపాధ్యక్షులు లౌడియా అనిల్ నాయక్ ఎస్టీ కమిషనర్ జె. హుస్సేన్ నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మండలంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా లౌడియా అనిల్ నాయక్ మాట్లాడుతూ.. ఇందల్వాయి మండల పరిధిలో 17 తండాలు ఉండగా, సుమారు 25 వేల నుంచి 30 వేల వరకు గిరిజన జనాభా ఉందని తెలిపారు. గిరిజనుల ఆరాధ్య దైవాలైన జగదాంబ దేవి, సంత్ సేవాలాల్ మహారాజ్ మందిర నిర్వహణకు కొందరు అడ్డంకులు సృష్టిస్తున్నారని, తమ ఆరాధ్య దైవాలను పూజించుకునే విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని కమిషనర్‌కు వివరించారు.గిరిజనుల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ఆటంకం కలిగించకుండా, జగదాంబ దేవి, సేవాలాల్ మహారాజ్ మందిర నిర్వహణకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యను ఎస్టీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి గిరిజనులకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మండల నాయకులు, గిరిజన పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను కమిషనర్‌కు వివరించారు.

సంపాదకీయం

21 లక్షల మంది ఫాలోవర్లు.. 33 ఓట్లు!

మెరిసేదంతా బంగారం కాదు..అన్నమాట.. తాజాగా ఎన్నికల్లో చూస్తే తెలిసొస్తుంది. సోషల్ మీడియాలో 21 లక్షల మంది మనల్ని ఫాలో అవుతుంటే.. మనం ఒక గ్రామానికి సర్పంచ్ కావడం పెద్ద కష్టమేమీ కాదని అనిపించొచ్చు. కానీ రాజస్థాన్‌కు చెందిన ఓంప్రకాశ్ బిష్ణోయ్‌కు ఓటర్లు ఒక చిన్న సందేశం ఇచ్చారు. .ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌లలో కలిపి 21 లక్షలకు పైగా ఫాలోవర్లు ఉన్న ఈ జ్యోతిష్యుడికి సర్పంచ్ ఎన్నికల్లో దక్కినవి కేవలం 33 ఓట్లు. .ఓంప్రకాశ్‌కు ఇన్‌స్టాగ్రామ్‌లో 14 లక్షలకు పైగా ఫాలోవర్లు, ఫేస్‌బుక్‌లో 2 లక్షలకు పైగా అనుచరులు, యూట్యూబ్‌లో సుమారు 5.5 లక్షల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ఈ సంఖ్యలన్నీ కలిపి చూస్తే, ఆయన ఎన్నికల ప్రచారానికి బయలుదేరినప్పుడు ఊరంతా కాదు, ఊళ్లన్నీ కదిలివస్తాయని ఎవరైనా అనుకోవచ్చు. కానీ ఆయన పోటీ చేసింది రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ జిల్లా ఓసియాన్ తహసీల్ పరిధిలో ఉన్న ఇండోన్ కీ ధానీ-ఎఎ గ్రామ పంచాయతీలో. ఓటర్లు సుమారు 1,600 మంది. వచ్చిన ఓట్లు 33.మరో అభ్యర్థి అయిన ఉపాధ్యాయుడికి 527 ఓట్లు వచ్చాయి. చివరకు కార్ల వ్యాపారం చేసే అభ్యర్థి సర్పంచ్‌గా గెలిచారు. ఈ ఫలితాన్ని చూస్తే ఒక విషయం అర్థమవుతుంది. ఇంటర్నెట్‌లో జనాన్ని సంపాదించడం ఒక కళ కావచ్చు. కానీ ఎన్నికల్లో జనాన్ని సంపాదించడం మరో కళ. మొదటి కళకు మంచి కెమెరా, ఆకర్షణీయమైన వీడియో, సరైన అల్గారిథమ్ సరిపోవచ్చు. రెండో కళకు మాత్రం ప్రజలు మిమ్మల్ని నమ్మాలి. ఆ నమ్మకాన్ని డబ్బు పెట్టి కొనలేరు, ఫాలోవర్ల సంఖ్య చూపించి అప్పుగా తీసుకోలేరు.ఓంప్రకాశ్ జ్యోతిష్యుడు.

ఓంప్రకాశ్ సుమారు 1,500 ఆవులున్న గోశాలను నిర్వహిస్తున్నానని, దాని కోసం 30 బిగాల భూమిని దానం చేశానని తెలిపారు. సర్పంచ్‌గా గెలిస్తే ప్రతి చిన్నారికి విద్య అందించడం, అనాథ జంతువులను ఆదుకోవడం, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా చూడటం తన లక్ష్యాలని చెప్పారు. గ్రామస్థులే తనను ఎన్నికల్లో పోటీ చేయమని ప్రోత్సహించారని కూడా వెల్లడించారు.ఇవన్నీ మంచి పనులే కావచ్చు. కానీ మంచి పని చేశామని చెప్పడం, ఆ పనుల ఆధారంగా ఓట్లు సంపాదించడం రెండూ వేర్వేరు విషయాలు. గోశాలలోని ఆవులు మనం చేసిన సేవకు సాక్షులుగా నిలబడవచ్చు. కానీ అవి పోలింగ్ బూత్‌కు వెళ్లి ఓటు వేయలేవు. సోషల్ మీడియాలోని ఫాలోవర్లు కూడా అదే పని చేశారు. తెర మీద కనిపించారు. ఓట్ల లెక్కలో మాత్రం కనిపించలేదు.గ్రామస్థులు పోటీ చేయమని ప్రోత్సహించారట. ప్రోత్సహించడం ఉచితం కాబట్టి చాలామంది చేసి ఉండొచ్చు అక్కడ మాట ఇచ్చినవాడే ఓటు వేస్తాడని హామీ లేదు. ఓటమి తర్వాత ఓంప్రకాశ్ వెల్లడించిన వివరాల ప్రకారం, తనకు వచ్చిన 33 ఓట్లలో 11 ఓట్లు కుటుంబ సభ్యులవే. మిగిలినవి సన్నిహితులు, తనతో కలిసి చదువుకున్నవారు వేశారని తెలిపారు.అంటే 21 లక్షల మంది ఫాలోవర్లున్న వ్యక్తికి ఎన్నికల సమయంలో కుటుంబ సభ్యులు, స్నేహితుల మద్దతే ప్రధానంగా కనిపించింది. ఈ లెక్క చూసి సోషల్ మీడియా కంపెనీలు బాధపడాల్సిన అవసరం లేదు. అవి తమ పని సరిగ్గానే చేశాయి. ఫాలోవర్లను చూపించాయి, వ్యూస్‌ను లెక్కించాయి, లైక్‌లను భద్రపరిచాయి. ఓట్లను మాత్రం హామీ ఇవ్వలేదు.

ఓంప్రకాశ్ ఓటమితో వెనక్కి తగ్గబోనని, గ్రామ ప్రజల కోసం పనిచేస్తూనే ఉంటానని చెప్పారు. అది స్వాగతించదగిన నిర్ణయమే. ఎన్నికల్లో గెలవకపోయినా ప్రజాసేవ చేయవచ్చు. గ్రామస్థుల నమ్మకాన్ని సంపాదించవచ్చు. తాను చెప్పిన లక్ష్యాలను ఆచరణలో చూపించవచ్చు. భవిష్యత్తులో ప్రజలు ఆయన పనిని చూసి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది.కానీ ఈ ఎన్నిక ఒక చిన్న హెచ్చరికను మాత్రం ఇచ్చింది. ప్రజాస్వామ్యంలో ఒక చిన్న కుర్చీ సంపాదించాలన్నా ప్రజల విశ్వాసం కావాలి. ఫాలోవర్లు మీ పోస్టును పైకి తీసుకెళ్తారు. ఓటర్లు మాత్రమే మిమ్మల్ని పదవిలోకి తీసుకెళ్తారు. ఆ రెండింటి మధ్య తేడా తెలియకపోతే, లక్షల మందిని వెనకేసుకొచ్చిన నాయకుడికి కూడా చివరికి తన కుటుంబ సభ్యుల ఓట్లనే లెక్కపెట్టుకోవాల్సి వస్తుంది.

EDITOR & PUBLISHER : PARVATHAM PARAMESH, PLACE OF PUBLICATION : 4-68, LAL LAXMI PURAM, KALLURU, MEDARAM NEREDCHARLA RAOD, SURYAPET,TELANGANA - 508218.
PRINTER : LAXMI NARAYANA KARNATI, RATNA GRAPHICS, PRINTING PRESS (NAME & ADDRESS) 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPPOSITE POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013. TGTEL/26/A2416, SHUBODHAYA DYNAMIC VAARTA